## అయాచితం మృతి కవులకు తీరని లోటు



అయాచితం నటేశ్వరశర్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కవులు, రచయితలు

కామారెడ్డి, సెప్టెంబర్ 16 : తెలంగాణ గర్వంచదగ్గ మహాకవి అయాచితం నటేశ్వర శర్మ మృతి కవులకు తీరని లోటు అని కామారెడ్డి కవులు అభిప్రాయపడ్డారు. కామారెడ్డిలోని వశిష్ట డిగ్రీ కళాశాలలో ఇటీవల స్వర్గస్తులైన ప్రముఖ కవి, రచయిత అష్టావధాని డాక్టర్ అయాచితం నటేశ్వర శర్మ సంస్మరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయాచితం నటేశ్వరశర్మ సాహితీ సలహాల ద్వారా ఎంతో మంది గొప్పవారిగా నిలిపిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. అనంతరం ప్రముఖ విమర్శకుడు, సంస్కృతాంధ్రా విద్యాంసులు, కవి, అమరేశం రాజేశ్వర్‌శర్మ సోమవారం మృతి చెందగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకట్, కళాపీఠం జిల్లా అధ్యక్షుడు మార బాల్ రెడ్డి, కార్యదర్శి పబ్బ విజయశ్రీ, గఫూర్ శిక్షక్, అంబీర్ మనోహర్‌రావు, సభ్యులు, కవులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు స్విమ్మింగ్ వస్తువులు అందజేత



మున్సిపల్ కార్మికులకు వస్తువులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ

కామారెడ్డి, సెప్టెంబర్ 16 : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు స్విమ్మింగ్ వస్తులను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రయ సోమవారం అందజేశారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా టేక్రియాల్ చెరువు వద్ద విధులు నిర్వహిస్తున్న శోభాయాత్ర సందర్భంగా మున్సిపల్ కార్మికులకు రేడియం జాకెట్, సైలాన్ గ్లోసెస్, స్విమ్మింగ్ ట్యూబ్స్, నైలాన్ రోప్, అప్రాన్స్, లైప్ జాకెట్లను ఆమె అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

### కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబర్ 16 : కామారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కామారెడ్డి కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లపై సోమవారం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులకు తెలిపారు. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయాలని సూచించారు. డీఆర్డీవో, మెప్మా ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవానికి మహిళలు హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, మహిళలు ప్రజలు కూర్చోవడానికి సరిపడా ఫర్నీచర్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, సీపీవో రాజారాం, డీఆర్డీవో సురేందర్, జిల్లా వయో వృద్ధుల, శిశు సంక్షేమ అధికారి బావయ్య, ట్రాన్స్‌కో ఎస్ఈ రమేశ్‌బాబు, జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబైన సమీకృత కార్యాలయం



సమీకృత కార్యాలయంలో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

కామారెడ్డి, సెప్టెంబర్ 16 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన ప్రజాపాలన దినోత్సవానికి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ముస్తాబైంది. మంగళవారం నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా వచ్చి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఎలాంటి పొరపాట్లూ లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

## సెప్టెంబర్ 17ను విద్రోహదినంగా గుర్తించాలి

బాన్సువాడ, సెప్టెంబర్ 16 : సెప్టెంబర్ 17ను తెలంగాణ విద్రోహ దినంగా గుర్తించాలని పీడీఎస్‌యూ(ఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ప్రగతి శీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం స్టూడెంట్ ఆధ్వర్యంలో బాన్సువాడలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బాలరాజ్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17ను తెలంగాన విద్రోహ దినంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు, ప్రజలు చేసిన పోరాటల ద్వారానే నిజాం పాలన అంతమైందన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నటువంటి జవహర్ లాల్ నెహ్రూ, నిజాం నవాబు అర్ధరాత్రి చర్చలు జరిపి కుమ్మక్కై తెలంగాణలో ఆనాటి ప్రధాని నెహ్రూ తన సైన్యాలను దింపి వందల మంది ఉద్యమకారులను పొట్టన పెట్టుకునారన్నారు. ఇది ముమ్మాటికీ తెలంగాణ విద్రోహదినంగా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ(ఎస్) జిల్లా నాయకులు లింగం, చరణ్, సాయినాథ్, శివకుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

# మందుబాబులు సిట్టింగ్ చేస్తే చర్యలు



మాందాపూర్‌లో పల్లె ప్రకృతి వనాన్ని శుభ్రం చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి గంగుబాయి



శుభ్రమైన పల్లె ప్రకృతి వనం

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

### పల్లె ప్రకృతి వనాన్ని శుభ్రం చేయించిన అధికారులు

బీబీపేట్, సెప్టెంబర్ 16 : మండలంలోని మాందాపూర్ గ్రామంలో ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని అధికారులు సోమవారం శుభ్రం చేయించారు. నమస్తే తెలంగాణలో మందుబాబులకు అడ్డాగా.. పల్లె ప్రకృతి వనం అనే శీర్షికన ఆదివారం ప్రచురితమైన కథనానికి ఎంపీవో కృష్ణ స్పందించారు. పంచాయతీ కార్యదర్శి గంగుబాయికి పల్లె ప్రకృతి వనాన్ని శుభ్రం చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో పంచాయతీ కార్యదర్శి సోమవారం సెలవు దినం అయినప్పటికీ పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి పంచాయతీ సిబ్బందితో మందుబాబులు తాగి పడేసిన మందు సీసాలు, గ్లాసులు, వాటర్ ప్యాకెట్లు, ప్లాస్టిక్ వ్యర్థాలను తీసివేయించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనం, అలాగే గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలంలో మందుబాబులు సిట్టింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీబీపేట ఎస్సై ప్రభాకర్‌కు వినతిపత్రాన్ని అందజేసి ప్రతి రోజూ రాత్రి పెట్రోలింగ్ చేసేలా చూసి మందుబాబులకు అడ్డుకట్ట వేస్తామన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గంగుబాయి మాట్లాడుతూ.. గ్రామస్తులు గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. పల్లె ప్రకృతి వనాన్ని శుభ్రం చేయించినందుకు అధికారులు, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

**విద్యుత్ స్తంభాన్ని పక్కకు తొలగించారు**

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 16: ఎల్లారెడ్డి పట్టణంలోని ఓ కాలనీలో రోడ్డు మధ్యలో ఉన్న ఓ విద్యుత్ స్తంభాన్ని అధికారులు తొలగింపజేసి, పక్కనే సిమెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. వినాయక నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా శోభాయాత్ర మార్గాన్ని అధికారులు ఈ నెల 10న పరిశీలించారు. పద్మశాలీ భవన్ నుంచి డెయిలీ మార్కెట్‌కు వెళ్లే మార్గంలో దొరవారి హన్మాన్ మందిరం వద్ద రోడ్డు మధ్యలో ఓ విద్యుత్ స్తంభం వంగిపోయి ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనిపై నమస్తే తెలంగాణ దినపత్రికలో వార్త ప్రచురితమైంది. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది రోడ్డు మధ్యలో వంగిపోయి ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి, పక్కనే కొత్త సిమెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది, నమస్తే తెలంగాణ యాజమాన్యానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఎల్లారెడ్డిలో కొత్త స్తంభాన్ని ఏర్పాటుచేస్తున్న విద్యుత్ సిబ్బంది

## సీఐ, ఎస్సైలకు సన్మానం

భిక్కనూరు,సెప్టెంబర్ 16 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సీఐ సంపత్‌కుమార్, ఎస్సై సాయికుమార్‌ను కాచాపూర్ గ్రామ సేవా సమితి సభ్యులు సోమవారం సన్మానించారు. రామేశ్వర్‌పల్లి గ్రామ శివారులో ఇటీవల కురిసిన వర్షాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నీట మునిగినిగాయి. అందులో ఉన్న ప్రజలు, చిన్నారులను కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అందుబాటులో ఉంటు సహాయ సహకారాలు అందించినందకు కాచాపూర్ గ్రామ సేవా సమితి తరపున శాలువాతో సత్కరించి, మెమెంటోలు అందించారు.ఎన్‌హెచ్ ఆర్సీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మర్రి మహిపాల్, జనరల్ సెక్రెటరీ, నర్సింహులు, భిక్కనూరు మండల అధ్యక్షుడు సందీప్, బీజేపీ అధ్యక్షుడు అనిల్ కుమార్, సంతోష్‌రెడ్డి, సత్యం, మోహన్ గౌడ్, నవీన్, చారి పాల్గొన్నారు.



సీఐ, ఎస్సైని సన్మానిస్తున్న గ్రామ సేవా సమితీ సభ్యులు

## విద్యుత్ స్తంభం ఏర్పాటు.. తొలగిన ఇబ్బందులు



మండల కేంద్రంలోని సహకార సంఘం షాపింగ్ కాంప్లెక్సు వద్ద ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. షాపింగ్ కాంప్లెక్సు వద్ద విద్యుత్ తీగలు కిందికి ఉండడంతో ప్రమాదకరమని గుర్తించిన అధికారులు కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి, నిమజ్జన శోభా యాత్రకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

-లింగంపేట, సెప్టెంబర్ 16

## చెరువు కట్ట బుంగ పూడ్చివేత



చెరువుకు పడిన బుంగను పూడ్చి వేయిస్తున్న నీటి పారుదల శాఖ అధికారులు

లింగంపేట, సెప్టెంబర్16: మండలంలోని భవానీపేట గ్రామంలో ఉన్న సద్వాల్ చెరువు కట్టకు ఏర్పడిన బుంగను నీటి పారుదల శాఖ అధికారులు పూడ్చి వేయించినట్లు గ్రామస్తులు సోమవారం తెలిపారు. సద్వాల్ చెరువు కట్టకు బుంగ పడిన విషయాన్ని నీటి పారుదల శాఖ అధికారులకు సమచారం అందించగా, ఏఈ అరుణప్రభ, వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ పరిశీలించారు. సాగు నీరు వృథా పోకుండా బుంగ పడ్డ ప్రాంతంలో మట్టితో పూడ్చి వేయించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తంచేశారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED**

★అనఘా షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (M/F), అర్హత (డిగ్రీ) సాలరీ 15,000/- Month మరియు అనుభవం గల ఎలక్ట్రిషన్ (డిప్లొమ ఎలక్ట్రిషన్) సాలరీ 15,000/- Month కావలెను. ఆసక్తిగలవారు వెంటనే ఐడి ప్రూఫ్, ఫోటో, స్టడీ సర్టిఫికేట్‌తో నేరుగా సంప్రదించగలరు.

NTZ-340395

**CHANGE OF NAME**

★I, KEMPU SAILU R/o. H.No.3-47/1, Mogpal, Dist. Nizamabad 503230, I have to change my Name/Surname KEMPU SAILOO

NTZ-340307

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
GST వర్తించును
సెల్ : 91827 77590

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# వైభవంగా గణనాథుడి శోభాయాత్ర

### ప్రశాంతంగా నిమజ్జనం



గాంధారిలో నిర్వహించిన శోభాయాత్రలో డ్యాన్స్ చేస్తున్న యువకులు

గాంధారి/ లింగంపేట/ రామారెడ్డి/ నస్రుల్లాబాద్/రాజంపేట్/భిక్కనూర్/ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 16: గాంధారి మండల కేంద్రంలో సోమవారం గణేశ్ నిమజ్జన శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. బ్యాండు చప్పుళ్లతోపాటు బాజా భజంత్రీల మధ్య శోభాయాత్ర కొనసాగగా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరుగకుండా ఎస్సై ఆంజనేయులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గణేశ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రకు తరలించారు. 1993– 1994 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. లింగంపేట మండలంలోని శెట్పల్లి, ఐలాపూర్ గ్రామాల్లో వినాయక నిమజ్జనం సోమవారం సాయంత్రం ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం రాత్రి నిమజ్జన శోభాయాత్ర ను ప్రారంభించారు. శోభాయాత్రలో యువకులు, చిన్నారులు నృత్యాలు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటుచేసుకోకుండా స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. రామారెడ్డి మండల కేంద్రంలో గణేశ్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా హిందూ సేనాయూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటుచేసుకోకుండా ఎస్సై నరేశ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల్లోని గ్రామాల్లో గణేశ్ నిమజ్జన శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. శోభాయాత్రకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకగా.. భక్తుల కోలాటాలు ఆకట్టుకున్నాయి.నస్రుల్లాబాద్‌లో సూర్య గణేశ్ మండల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామంలో రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భిక్కనూరు మండలం జంగంపల్లిలో ఎడ్ల బండిపై వినాయకుడి శోభాయత్రను నిర్వహించారు. ఎల్లారెడ్డిలోని నీలకంఠేశ్వర వినాయక మండపం వద్ద దాతల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.



దుర్కి గ్రామంలో అలంకరించిన గణేశ్ మండపం



భిక్కనూర్ మండలం జంగంపల్లిలో ఎద్దుల బండిపై వినాయకుడి శోభాయాత్ర

### వినాయక లడ్డూ వేలం

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్16: మండలంలోని వెంకంపల్లి గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి చేతిలో లడ్డూకు సోమవారం వేలం నిర్వహించారు. వేలంలో గ్రామానికి చెందిన చిలుకూరి భుజంగారెడ్డి రూ.64వేలకు లడ్డూను దక్కించుకున్నట్లు మాజీ సర్పంచ్ ఆకిడి శుభాకర్‌రెడ్డి తెలిపారు. రెండో లడ్డూను ఆకిడి సుజిత్‌రెడ్డి రూ.37 వేలు, మూడో లడ్డూను చిలుకూరి సురేందర్‌రెడ్డి రూ.2100కు దక్కించుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జైపాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, పీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ముంబాజీపేట తండాలో..**

లింగంపేట, సెప్టెంబర్16: లింగంపేట మండలం ముంబాజీపేట తండాలోని నాయక్ గల్లీలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ఉంచిన లడ్డూను వేలం వేయగా మాజీ సర్పంచ్ బలరాం నాయక్ 25,100 రూపాయలకు దక్కించుకున్నట్లు తండావాసులు తెలిపారు.

## కాలిఫోర్నియా వర్సిటీలో జుక్కల్ ఎమ్మెల్యే ప్రసంగం



బిచ్కుంద, సెప్టెంబర్ 16: అమెరికా పర్యటనలో ఉన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ప్రతిష్టాత్మక యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలిలో నిర్వహించిన 43వ ఇన్నోవేషన్ ఫోరమ్‌లో ప్రసంగించారు. 'గ్రామీణాభివృద్ధికి వ్యూహాలు– ప్రజాసేవలో విశ్వాస ఆధారిత విలువల ప్రభావం' అనే అంశంపై ప్రసంగించడానికి ఆయనను ఆహ్వానించారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జుక్కల్ నియోజక వర్గ స్థితిగతులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రపంచ స్థాయి శాస్త్ర వేత్తలు, మేధావులు, వ్యాపార వేత్తలు, వైద్యులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

గాంధారి, సెప్టెంబర్ 16: మండలంలోని గండివేట్ గ్రామంలో వివిధ వినాయక మండపాల వద్ద పేకాట ఆడుతున్న ఇరవై మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారి నుంచి రూ. 29, 700 స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలో ఎవరైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా పేకాట ఆడితే సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

లింగంపేట, సెప్టెంబర్16: మండలంలోని పొల్కంపేట్ గ్రామానికి చెందిన గూని గంగయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా.. అంత్యక్రియల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగరాజుగౌడ్ మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశానుసారం అంత్యక్రియల నిమిత్తం గంగయ్య భార్య లక్ష్మికి ఆర్థిక సాయం అందించినట్లు ఆయన తెలిపారు. నాయకులు అజయ్‌గౌడ్, సాయిబాబా, అజయ్, రవి, పోశయ్య, గంగయ్య తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారిపై ట్రా'ఫికర్'



మల్లయపల్లి గేటు సమీపంలో చెట్లు నరకడంతో రోడ్డు పైన పడిన కొమ్మలు

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 16 : ఎల్లారెడ్డి నుంచి మెదక్ వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపడుతున్న పనుల్లో రోడ్డుకు ఇరువైపులా భారీ వృక్షాలను నరికివేస్తున్నారు. అయితే చెట్ల నరికివేత సమయంలో కాంట్రాక్టర్ నిబంధనలు పాటించక పోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏదో ఒక ప్రాంతంలో చెట్ల నరికివేత కారణంగా అరగంటపాటు ట్రాఫిక్ స్తంభించి పోతున్నది. చిన్నపాటి కటింగ్ మిషన్‌తో భారీ వృక్షాలను కట్ చేయడం కారణంగా ప్రతి రెండు గంటలకు ఒకసారి అరగంట సమయం రోడ్డుపైనే వేచి ఉండాల్సి వస్తున్నదని ప్రయాణికులు వాపోతున్నారు. రాజధాని హైదరాబాద్‌కు వెళ్లే ప్రయాణికులూ ఇక్కడ ఇబ్బందులు తప్పడం లేదని చెబుతున్నారు. చెట్ల నరికివేత సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

ఎల్లారెడ్డి రూరల్/ నాగిరెడ్డిపేట/ బిచ్కుంద, సెప్టెంబర్ 16: మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లింలు ఎల్లారెడ్డి పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని, మిఠాయిలు పంచుకున్నారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రం గోపాల్‌పేటలో ప్రధాన రహదారిపై ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో మత గురువులతో పాటు పెద్దలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బిచ్కుందలో పేదలకు మిఠాయిలు, ఆహార పదార్థాలను పంపిణీ చేశారు.





ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలం గోపాల్‌పేట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు